
# టీజీ ఎడ్‌సెట్‌కు 87 శాతం హాజరు

**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** రెండేళ్ల బీఈడీ కోర్సులో ప్రవేశానికి తెలంగాణ వ్యాప్తంగా గురువారం నిర్వహించిన (టీజీ ఎడ్‌సెట్ -2024) ప్రశాంతంగా ముగిసింది. ఆన్‌లైన్ కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించిన ఈ ప్రవేశ పరీక్షకు 87 శాతం మంది అభ్యర్థులు హాజరైనట్లు టీజీ ఎడ్ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ ఆలువాల రవి ప్రకటించారు. ఎడ్‌సెట్‌కు 33,879 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా వీరికి రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించారు. సెషన్-1లో 16,929 మందికి గానూ 14,633 మంది, సెషన్-2లో 16,950 మందికి గానూ 14,830 మంది అభ్యర్థులు హాజరయ్యారు. తొలి సెషన్‌ను ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, రెండో సెషన్‌ను మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 79 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించారు.

# తెలంగాణ బియ్యానికి ఓ బ్రాండ్

**• రైతులను నిరుత్సాహ పరచకండి • డీఎస్ చౌహాన్**

**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** తెలంగాణ బియ్యానికి ఓ బ్రాండ్ ఉందని, రైతులను నిరుత్సాహ పర్చొద్దని పౌరసర ఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ సూచించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 83 శాతం ధాన్యా నికి చెల్లింపులు జరిగాయని ఆయన తెలిపారు. ధాన్యం అమ్మిన 3 రోజుల్లోనే డబ్బులు పడ్డాయని రైతు లు చెబుతున్నారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 7,241 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు జరుగుతోందని గుర్తు చేశారు. గురువారం హైదరాబాద్‌లో పౌరసర ఫరాల శాఖ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం తీసుకు వస్తున్న రైతులతో నేరుగా మాట్లాడానని, అన్నదాతలకు ఫోన్ చేసి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నానని డీఎస్ చౌహాన్ చెప్పారు. అంతా బాగానే ఉందని చాలా మంది కర్షకులు సంతృప్తి వ్యక్తం చేశారని తెలిపారు. రైతులను నిరుత్సాహ పరిచేలా వార్తలు రాయొద్దని మీడియా సంస్థలకు సూచించారు. ధాన్యం కొనుగోళ్ల కోసం రాష్ట్ర, జిల్లా స్థాయిలో యాక్షన్ ప్లాన్ రూపొందించు కున్నామని వెల్లడించారు. గతంలో ఏప్రిల్ తొలి వారం తర్వాతే ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరిచారని కానీ ఈ ఏడాది మార్చి 25వ తేదీ లోపే కొనుగోలు కేంద్రాలు తెరిచామని పేర్కొన్నారు.

## వేగంగా కొనుగోళ్లు...

రాష్ట్రంలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు వేగవం తంగా సాగుతున్నాయని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్ స్పష్టం చేశారు. ప్రజాప్రతి నిధుల విమర్శలు సహా కొన్ని ప్రసార మాధ్యమాల్లో వస్తున్న కథనాలు వాస్త వానికి దూరంగా ఉన్నాయని ఖండించారు. 7,241 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు జరుగుతోందని అంతా బాగానే ఉందని చాలా మంది రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.

# నేడే పాలీసెట్

**• ఏర్పాట్లు పూర్తి • పరీక్షకు 92వేల మంది దరఖాస్తు**

**హైదరాబాద్ ,ఆంధ్రప్రభ బ్యూరో:** డిప్లమో కోర్సుల్లో ప్రవేశానికి రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణా మండలి నిర్వహించే పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పాలీసెట్) శుక్రవారం తెలంగాణ వ్యాప్తంగా జరగనుంది. ఈ పరీక్షను పకడ్బం దీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు సాంకేతిక విద్యా శాఖ ప్రకటిం చింది. రాష్ట్రవ్యాప్తంగా 250 కేంద్రాల్లో జరిగే ఈ పరీక్షకు మొత్తం 92,808 మం ది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. పరీక్ష ఉదయం 11 గంటల నుండి మధ్యా హ్నం 1.30 గంటల వరకు జరుగుతుంది. పరీక్ష ప్రారంభానికి ఒక గంట ముం దుగా కేంద్రాలలోకి ప్రవేశం ప్రారంభ మవుతుంది. ఉదయం 11 గంటల తర్వాత అభ్యర్థులను పరీక్ష హాలులోకి అను మతించరు. విద్యార్థులు రెండు వైపులా ఓఎంఆర్ షీట్ వివరాలను పూరించి సంతకం చేయాలని నిర్వాహకులు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా హెచ్‌బి బ్లాక్ పెన్సిల్, ఎరేజర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ను వెంట తెచ్చుకోవాలని, హాల్‌టికెట్‌పై ఫొటో ముద్రించని వారు పాస్‌పోర్టు సైజ్ ఫొటో, ఆధార్ కార్డు వెంట తీసుకురావాలని కోరారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరు. వ్యవ సాయం, పశువైద్యం, ఉద్యాన వనాలలో డిప్లొమాతో పాటు రాష్ట్రం లోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్‌లలో మూడేళ్ల ఇంజనీరింగ్, నాన్-ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులలో ప్రవేశానికి పాలిసెట్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

# అవినీతి అధికారికి నాలుగేళ్ల జైలు

**హైదరాబాద్,ఆంధ్రప్రభ :** లంచం కేసులో నేరం రుజువు కావడంతో కరీంనగర్ ఏడీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ అన్నారెడ్డి ప్రాణవేందర్ రెడ్డికి నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.6 వేల జరిమానా విధిస్తూ ఏసీబీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కుమార్‌వివేక్ గురువారం తీర్పునిచ్చారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాల గ్రామానికి చెందిన దైవాల శ్రీనివాస్ 2013 ఆగస్టు 27న అదే గ్రామంలో ఎరువుల దుకాణం అనుమతి కోసం కరీంనగర్‌లోని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఆఫీసులో దరఖాస్తు చేసుకున్నాడు.కరీంనగర్ ఏడీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న అన్నారెడ్డి ప్రాణవేందర్‌రెడ్డి శ్రీనివాస్ దరఖాస్తు చేసుకున్న ఫైలును పై అధికారులకు పంపి అనుమతి ఇప్పించేందుకు రూ.3 వేల లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో శ్రీనివాస్ నేరుగా కరీంనగర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు 2013 సెప్టెంబర్ 5న శ్రీనివాస్ నుంచి లంచం తీసుకుంటున్న ప్రాణవేందర్‌రెడ్డిని ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ ఆధ్వర్యంలో సిబ్బంది రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం అతనిపై కేసు నమోదు చేసిన ఏసీబీ డీఎస్పీ ఈ కేసుపై దర్యాప్తు జరిపారు. సాక్షులను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిశోర్‌కుమార్ కోర్టులో ప్రవేశపెట్టి విచారించారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన జడ్జి వివేక్ కుమార్ నిందితుడు ప్రాణవేందర్‌రెడ్డికి నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.6 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. ప్రస్తుతం ప్రాణవేందర్‌రెడ్డి గంగాధర వ్యవసాయ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# ఐదేళ్లపాటు సర్కార్‌కు ఢోకా లేదు

**• రేవంత్, టీం సభ్యులు భేష్ • ఉత్తమ్‌కుమార్ రెడ్డి వైట్‌పేపర్ వంటివారు.. ఇంక్ చల్లకండి • మహేశ్వర్‌రెడ్డికి జగ్గారెడ్డి హితవు**

**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి సర్కార్ ఐదేండ్ల పాటు ఉంటుందనీ, ఆయన ప్రభుత్వానికి ఢోకా లేదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాష్ రెడ్డి (జగ్గారెడ్డి) చెప్పారు. టీం కేప్టెన్ గా సభ్యులందరితో కలిసి రేవంత్ రెడ్డి సమిష్టిగా నిర్ణయాలు తీసుకుంటున్నారని తెలిపారు. నీటిపారుదలశాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఉత్తములనీ ,వైట్ పేపర్ వంటివారని, ఆయనపై ఇంక్ చల్లకండని కోరారు. గురువారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డికి ఉత్తమ్‌పై ఎందుకు కోపమొచ్చిందో తెల్వదనీ, ఆయనపై బట్టకాల్చి మీద వేస్తున్నాడని ఆరోపించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆచీతూచీ పని చేసుకుంటారని, ఎవరి ట్రాప్‌లో కూడా పడే వ్యక్తికాదనీ, కావాలనే ఉత్తమ్ కుమార్ రెడ్డిని టార్గెట్ చేసుకుని విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. నిజంగా ఉత్తమ్ తప్పుచేసి ఉంటే ప్రతిపక్షాలు రచ్చచేసి ఉండేవని అన్నారు.ప్రతిరోజు ఏదో టాక్స్ పేర మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతున్నారని, నిజంగా ఆయన వద్ద అవినీతికి సంబంధించిన ఆధారాలు ఉంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. బీజేఎల్పీ లీడర్ గా ఆయనకు మాట్లాడే హక్కు ఉందనీ , సీఎం రేస్‌ల పంచాయితీని బంద్ చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షపాతి అనీ, అదే విధంగా రైతుల పక్షం ఉండే పార్టీ అనీ అందుకే వర్షాలు పడ్డాయని చెప్పారు. అకాల వర్షాలకు రైతులు పంటలు దెబ్బతిన్న విషయం వాస్తవమేననీ, వారిని అదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. ప్రతిగింజను కూడా కొంటామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రకటించారని జగ్గారెడ్డి గుర్తుచేశారు. రైతులు , రైస్ మిల్లర్లు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన వసరం లేదని చెప్పారు.

# హరీష్‌రావును తెలంగాణ సమాజం క్షమించదు

**• సోనియాగాంధీ కాళ్లు మొక్కినప్పుడు తెల్వదా ఆమె ఎవరో? • తెలంగాణ తల్లిపైనే విమర్శలా • పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ధ్వజం**

**హైదరాబాద్,ఆంధ్రప్రభ :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలకు సోనియా గాంధీని ఆహ్వానించడాన్ని మాజీ మంత్రి,బీఆర్ఎస్ నేత టి హరీష్ రావు తప్పు పట్టడాన్ని కాంగ్రెస్ పార్టీ పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండిం చారు. హరీష్ రావుకు మతితప్పిందనీ, అందుకే సోనియాపై విమర్శలు చేస్తున్నా రని మండిపడ్డారు. గురువారం గాంధీభవన్ లో ఆయన విలేఖరుల సమా వేశంలో మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన తల్లిగా తెలంగాణ ఆవిర్భావ దినోత్స వానికి సోనియాగాంధీని ఆహ్వానిస్తున్నామనీ, ఆమెను ఆహ్వా నించ రాదని అనడానికి నువ్వెవరవని ప్రశ్నించారు. తెలంగాణ వచ్చిన సందర్భంగా సోని యాగాంధీ నివాసానికి కేసీఆర్, కేటీఆర్, కవితతో పాటు హరీష్‌రావుకూడా సకుటుంబాలతో సహా వెళ్లికాళ్లు మొక్కారని, ఈ విషయం మరచి పోయావా హరీష్ అని ప్రశ్నించారు. సోనియా లేనిదే తెలంగాణ రాష్ట్ర మనేదే లేదనీ, హరీష్ రావు తాను చేసిన వ్యాఖ్యలపై సిగ్గుతో తలవంచుకోవాలని కోరారు. యువకుల బలిదానాలు, తెలంగాణ వెనుకబాటును గుర్తిం చిన సోనియాగాంధీ ఎన్ని అడ్డంకులు ఎదురైనప్పటికీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు.

## ఉనికికోసమే బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి విమర్శలు

బీజేపీలో తన ఉనికిని చాటుకునేందుకే బీజేఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతలు, మంత్రులపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. 1,30,00 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి , సంబంధిత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రూ. వేలకోట్ల యూ టాక్స్ వసూలు చేశారనడం అబద్ధమని రామ్మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారని, లక్షల కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఎక్కడి నుంచి వస్తుందని ప్రశ్నించారు. మహేశ్వర్ రెడ్డి చెబుతున్నవన్నీ సత్యదూరమైన విమర్శలేనని రామ్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఆగస్టు 15 లోగా సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ చేస్తారని చెప్పారు.

## కాకతీయ సిమెంట్ షుగర్ మరియు ఇండస్ట్రీస్ లిమిటెడ్

1-10-140/1, గురుకృప, అశోక్‌నగర్, హైదరాబాద్ - 500020.
CIN : L26942TG1979PLC002485 వెబ్‌సైట్ : www.kakatiyacements.com

31.03.2024తో ముగిసిన త్రైమాసిక మరియు వార్షిక అడిట్ చేసిన ఆర్థిక ఫలితాల సారాంశం (రూ. లక్షలలో)

| క్ర సం. | వివరములు | ముగిసిన త్రైమాసిక 31.03.2024 (ఆడిట్ చేసినవి) | ముగిసిన త్రైమాసిక 31.12.2023 (ఆడిట్ చేయనివి) | ముగిసిన త్రైమాసిక 31.03.2023 (ఆడిట్ చేసినవి) | ముగిసిన సంవత్సర 31.03.2024 (ఆడిట్ చేసినవి) | ముగిసిన సంవత్సర 31.03.2023 (ఆడిట్ చేసినవి) |
|---|---|---|---|---|---|---|
| 1. | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం (నికరం) | 3085.86 | 4702.73 | 4584.22 | 15595.25 | 15,415.05 |
| 2. | నికర లాభం/(నష్టం) కాలానికి (పన్ను, మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంలకు ముందు) | 66.91 | (213.40) | (71.24) | (152.68) | (562.70) |
| 3. | నికర లాభం/(నష్టం) పన్నుకు ముందు కాలానికి (మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ అంశాలకు తరువాత) | 66.91 | (213.40) | (71.24) | (152.68) | (562.70) |
| 4. | పన్ను తరువాత కాలానికి నికర లాభం (అసాధారణ అంశాల తరువాత) | 141.77 | (283.75) | 34.16 | (134.45) | (446.47) |
| 5. | కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (కాలానికి లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉంది) | 156.10 | (283.75) | 21.23 | (120.12) | (459.40) |
| 6. | ఈక్విటీ వాటా మూలధనం | 777.39 | 777.39 | 777.39 | 777.39 | 777.39 |
| 7. | రిజర్వుల (గత సంవత్సర ఆస్తి అప్పుల పట్టీలో చూపిన విధంగా రీవాల్యూయేషన్ రిజర్వులు మినహా) | -- | -- | -- | 21,747.21 | 22,100.53 |
| 8. | ప్రతి వాటా ఆర్జనలు (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు ఆపివేసిన కార్యకలాపాల కొరకు) 1. బేసిక్ (రూ.) 2. డైల్యూటెడ్ (రూ.) | 1.82 | (3.65) | 0.44 | (1.73) | (5.74) |

సూచనలు :-
1. పై ఫలితాలు 23.05.2024న జరిగిన సంబంధిత సమావేశాలలో ఆడిట్ కమిటీచే సమీక్షించబడి మరియు డైరెక్టర్‌ల బోర్డుచే ఆమోదించబడినది.
2. సెబీ (లిస్టింగ్ ఆబ్లికేషన్లు మరియు డిస్‌క్లోజర్ ఆవశ్యకతలు) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47 (1) (బి) కు అనుగుణంగా ఈ ఆర్థిక ఫలితాలు ప్రచురించబడినవి.
3. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్ క్లోజర్ ఆవశ్యకతలు) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లతో దాఖలు చేయబడిన 31.03.2024 తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరం ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక సారాంశం పైన ఇవ్వబడినది. 31.03.2024తో ముగిసిన సదరు త్రైమాసిక మరియు సంవత్సరం ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూన బిఎస్‌ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్లు (www.bseindia.com), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్ (www.nseindia.com), వద్ద మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.kakatiyacements.com వద్ద అందుబాటులో ఉన్నవి.
4. బోర్డు పది రూపాయల షేర్ ఒక్కంటికి మూడు రూపాయల డివిడెండ్ 31 మార్చి, 2024తో ముగిసిన వార్షిక సంవత్సరమునకు ప్రతిపాదించబడినది.

కాకతీయ సిమెంట్ షుగర్ మరియు ఇండస్ట్రీస్ లిమిటెడ్ కొరకు
పి. వీరయ్య
చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్

స్థలం : హైదరాబాద్
తేది : 23-05-2024

## SAVEN TECHNOLOGIES LIMITED

Regd. Office: No. 302, My Home Sarovar Plaza, 5-9-22, Secretariat Road, Hyderabad- 500 063.
Ph : 040 - 2323 7303 / 04, 2323 3358, Fax : 040 - 2323 7306
CIN:L72200TG1993PLC015737

31 మార్చి, 2024తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరం కొరకు ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం

(₹ లక్షలలో)

| క్ర. సం | వివరాలు | ముగిసిన త్రైమాసికం 31-03-2024 ఆడిట్ చేసినవి | ముగిసిన సంవత్సరం 31-03-2024 ఆడిట్ చేసినవి | ముగిసిన త్రైమాసికం 31-03-2023 ఆడిట్ చేసినవి |
|---|---|---|---|---|
| 1 | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం (నికరం) | 350.89 | 1407.87 | 359.35 |
| 2 | పన్ను తరువాత సాధారణ కార్యకలాపాల నుండి నికర లాభం | 56.56 | 249.36 | 51.91 |
| 3 | మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి (లాభం/(నష్టం) కాలానికి (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) చేరి ఉన్నది) | 67.67 | 280.97 | 61.25 |
| 4 | ఈక్విటీ వాటా మూలధనం | – | 108.79 | – |
| 5 | గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్‌షీట్‌లో చూపిన విధంగా ఇతర ఈక్విటీ | – | 1737.23 | – |
| 6 | ప్రతి వాటాకు ఆర్జనలు (ముఖ విలువ రూ.1/-చొప్పున) (వార్షికం కానివి) బేసిక్ మరియు డైల్యూటెడ్ రూ. | 0.52 | 2.29 | 0.48 |

గమనిక : పైన తెల్పినవి సెబీ (లిస్టింగ్ మరియు ఇతర డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలు చేయబడిన 31 మార్చి, 2024తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరం కొరకు ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల యొక్క సవివర నమూనా యొక్క సారాంశం. 31 మార్చి, 2024తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరం కొరకు ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్ (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ (www.saven.in) పై కూడా అందుబాటులో గలవు.

For Saven Technologies Limited
Sd/-
Murty Gudipati
Managing Director & CEO
DIN: 01459606

Place : Hyderabad
Date : 23-05-2024

## GOCL Corporation Limited

CIN: L24292TG1961PLC000876
Registered Office: IDL Road, Kukatpally, Hyderabad-500 072.
Ph: 040-23810671-9; Fax: 040-23813860; Web: www.goclcorp.com; Email Id: secretarial@goclcorp.com

మార్చి 31,2024తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరం కొరకు ఆడిట్ చేసిన కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క నివేదిక యొక్క సారాంశం (₹ లక్షలలో)

| క్ర సం | వివరాలు | ముగిసిన త్రైమాసికం 31.03.2024 (ఆడిట్ చేసినవి) | ముగిసిన త్రైమాసికం 31.12.2023 (ఆడిట్ చేయనివి) | ముగిసిన త్రైమాసికం 31.03.2023 (ఆడిట్ చేసినవి) | ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్ చేసినవి) | ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్ చేసినవి) |
|---|---|---|---|---|---|---|
| 1. | మొత్తం ఆదాయం | 23696.34 | 22966.28 | 30191.00 | 94903.20 | 140971.46 |
| 2. | నికర లాభం కాలానికి (పన్ను, మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంలకు ముందు) | 666.46 | 1370.15 | 1592.21 | 6096.93 | 33907.96 |
| 3. | నికర లాభం కాలానికి పన్నుకు ముందు (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంలకు తర్వాత) | 561.48 | 1933.01 | 1652.85 | 6406.53 | 32885.99 |
| 4. | నికర లాభం కాలానికి పన్ను తరువాత (మినహాయింపదగిన మరియు అసాధారణ ఐటంల తర్వాత) | 494.07 | 1543.67 | 1376.01 | 4825.29 | 21115.32 |
| 5. | మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి (కాలానికి (పన్ను తరువాత) లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉంది) | 650.68 | 1707.86 | 867.75 | 5985.48 | 27124.79 |
| 6. | చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ₹ 2/- చొప్పున) | 991.45 | 991.45 | 991.45 | 991.45 | 991.45 |
| 7. | రిజర్వులు అనగా ఇతర ఈక్విటీ (వార్షీకరించబడినవి) | | | | 140910.60 | 139958.66 |
| 8. | ప్రతి వాటాకు ఆర్జనలు (₹ 2/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాల కొరకు) బేసిక్ మరియు డైల్యూటెడ్ (₹) | 1.00 | 3.12 | 2.78 | 9.73 | 42.59 |

కంపెనీ యొక్క స్టాండ్ అలోన్ ఆడిట్ చేసిన ఆర్థిక నిర్వహణలు సంక్షిప్తంగా దిగువ ఇవ్వబడినవి :

| క్ర సం | వివరాలు | ముగిసిన త్రైమాసికం 31.03.2024 (ఆడిట్ చేసినవి) | ముగిసిన త్రైమాసికం 31.12.2023 (ఆడిట్ చేయనివి) | ముగిసిన త్రైమాసికం 31.03.2023 (ఆడిట్ చేసినవి) | ముగిసిన సంవత్సరం 31.03.2024 (ఆడిట్ చేసినవి) | ముగిసిన సంవత్సరం 31.03.2023 (ఆడిట్ చేసినవి) |
|---|---|---|---|---|---|---|
| 1. | మొత్తం ఆదాయం | 4841.32 | 3920.15 | 6310.86 | 19159.83 | 53124.40 |
| 2. | పన్నుకు ముందు లాభం | 837.75 | 1076.41 | 1395.82 | 5589.39 | 35599.24 |
| 3. | పన్నుకు తరువాత లాభం | 638.02 | 835.76 | 1034.95 | 4121.58 | 23285.25 |
| 4. | చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ₹ 2/- చొప్పున) | 991.45 | 991.45 | 991.45 | 991.45 | 991.45 |
| 5. | రిజర్వులు అనగా ఇతర ఈక్విటీ (వార్షీకరించబడినవి) | | | | 62078.26 | 62941.47 |
| 6. | ప్రతి వాటా ఆర్జనలు ( ₹ 2/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాల కొరకు) బేసిక్ మరియు డైల్యూటెడ్ (₹) | 1.28 | 1.69 | 2.09 | 8.31 | 46.97 |

గమనిక:
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్‌క్లోజర్ ఆవశ్యకతలు) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజ్‌లతో దాఖలు చేయబడిన మార్చి 31, 2024తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరం కొరకు కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్ అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క సవివర నమూనా యొక్క సారాంశం పైన ఇవ్వబడినది. ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్ అనగా www.bseindia.com, www.nseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.goclcorp.com పై కూడా అందుబాటులో కలవు.

బోర్డు ఉత్తర్వు మేరకు
జిఓసిఎల్ కార్పొరేషన్ లిమిటెడ్ కొరకు
సం/- పంకజ్ కుమార్
మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
డిఐఎన్ :08460825

ప్రదేశము : హైదరాబాద్
తేది : మే 23, 2024

• ENERGETICS • REALTY
HINDUJA GROUP

## ఎన్ఎసిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

NAGARJUNA NACL

సిఐఎన్ : ఎల్24219టిజి1986పిఎల్‌సి016607
నమోదిత కార్యాలయం : ప్లాట్ నెం.12-ఎ, 'సి'బ్లాక్, లక్ష్మి టవర్స్, నెం. 8-2-248/1/7/78, నాగార్జున హిల్స్, పంజాగుట్ట, హైదరాబాద్ - 500 082. తెలంగాణ రాష్ట్రం, ఇండియా. ఫోన్ నెం.040-24405100.
e-Mail : investors@naclind.com, వెబ్‌సైట్ : www.naclind.com,

### పోస్టల్ బ్యాలెట్ మరియు రిమోట్ ఇ-ఓటింగ్ సమాచారం యొక్క నోటీసు

మెసర్స్ ఎన్ఎసిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ది కంపెనీ) యొక్క సభ్యులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్లు మరియు డిస్‌క్లోజర్ ఆవశ్యకతలు) రెగ్యులేషన్స్ 2015 ("సెబీ లిస్టింగ్ రెగ్యులేషన్స్") ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా వారిచే జారీ చేయబడిన సెక్రటేరియల్ స్టాండర్డ్-2 మరియు ఏవేని ఇతర వర్తించు చట్టాలు మరియు రెగ్యులేషన్స్ సహా జనరల్ సర్క్యులర్ నెం.14/2020 తేది : ఏప్రిల్ 08, 2020, 17/2020 తేది : ఏప్రిల్ 13, 2020, 22/2020 తేది : జూన్ 15, 2020, 33/2020 తేది : సెప్టెంబర్ 28, 2020, 39/2020 తేది : డిసెంబర్ 31, 2020, 10/2021 తేది : జూన్ 23, 2021, 20/2021 తేది : డిసెంబర్ 08, 2021, 3/2022 తేది : మే 05, 2022 11/2022 తేది: డిసెంబరు 28, 2022 మరియు 09/2023 తేది సెప్టెంబర్ 25, 2023 సహా ఇందుకు సంబంధించి జారీ చేయబడిన ఏవేని ఇతర సర్క్యులర్లు ("సంబంధిత సర్క్యులర్లు") ప్రకారం రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ నిర్వహించుటకు /సాధారణ సమావేశంలు జరుపుటకు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఎ)చే పేర్కొనబడిన మార్గదర్శకాలకు అనుగుణంగా మరియు సమయానికి అమలులో ఉన్న, ఏదేని చట్టబద్ధ సవరణ(లు), మాడిఫికేషన్(లు) వేరియేషన్(లు) లేదా రీ-ఎనాక్ట్‌మెంట్(లు) సహా కంపెనీలు (మేనేజ్‌మెంట్ మరియు అడ్మినిస్ట్రేషన్) రూల్స్ 2014 ("ది రూల్స్") యొక్క రూల్ 20 మరియు 22తో చదవబడే కంపెనీల చట్టం, 2013("ది యాక్ట్") యొక్క సెక్షన్ 108, సెక్షన్ 110 యొక్క నిబంధనలు మరియు ఏవేని ఇతర వర్తించు నిబంధనలు అనుసరించి ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా మాత్రమే ("రిమోట్ ఇ-ఓటింగ్") ఓటింగ్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ పద్ధతి ద్వారా ఆమోదం కొరకు కంపెనీ సభ్యులచే పరిశీలించుట కొరకు ఈ నోటీసులో పొందుపరిచిన తీర్మానం ప్రతిపాదించబడినది.

ఎంసిఎ మరియు సెబీ సర్క్యులర్ల నిబంధనల మేరకు డిపాజిటరీ పార్టిసిపెంట్(లు)/కంపెనీ/రిజిస్ట్రార్ మరియు వాటాబదిలీ ఏజెంట్ ("ఆర్‌టిఎ") అనగా ఎక్స్‌ఎల్ సాఫ్ట్‌టెక్ సిస్టమ్స్ లిమిటెడ్ వారితో వారి ఇ-మెయిల్‌చిరునామాలు నమోదు కాబడిన కంపెనీ సభ్యులకు మాత్రమే ఎలక్ట్రానిక్ విధానం ద్వారా నోటీసు పంపబడినది. నోటీసు ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా పంపుటను మే 23, 2024న పూర్తి చేసినది.

ప్రక్రియ మరియు రిమోట్ ఇ-ఓటింగ్ యొక్క విధానం సూచిస్తూ ఇతర విషయాలతో పాటు నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.naclind.com, స్టాక్ ఎక్ఛేంజ్‌ల యొక్క వెబ్‌సైట్ అనగా బిఎస్‌ఇ లిమిటెడ్ www.bseindia.com మరియు నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ www.nseindia.com మరియు సిడిఎస్ఎల్ యొక్క వెబ్‌సైట్ https://www.evotingindia.com వద్ద కూడా అందుబాటులో కలదు.

సమయానుకూలముగా సవరించిన విధముగా కంపెనీలు (యాజమాన్యం మరియు పరిపాలన) రూల్స్ 2014 ("రూల్స్") యొక్క రూల్ 20తో చదువుకొనే చట్టం యొక్క సెక్షన్ 108 క్రింద నిబంధనలు, లిస్టింగ్ రెగ్యులేషన్లు యొక్క రెగ్యులేషన్ 44 మరియు ఐసిఎస్ఐ వారిచే జారీ చేయబడిన ఎస్-ఎస్-2 అనుసరించి కంపెనీ వారు ప్రతిపాదించిన వ్యాపారములు నిర్వర్తించుటకు సంబంధించి ఎలక్ట్రానిక్ విధానం ద్వారా వారు ఓటు వేయుటకు తన సభ్యులకు వీలుగా తన సభ్యులకు రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం కల్పించుట కొరకు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ (సిడిఎస్ఎల్) వారిని నియమించినది.

రూల్స్‌తో చదువుకొనే చట్టం, ఎస్ఎస్-2 మరియు ఎంసిఎ సర్క్యులర్లను అనుసరించి వివరాలు దిగువ ఇవ్వబడినవి. :

ఎ) భౌతిక రూపం లేదా డీమెటీరియలైజ్డ్ రూపంలో శుక్రవారం మే 17, 2024 ("కటాఫ్ తేది") నాటికి వాటాలు కలిగిన సభ్యులు మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయుటకు వారి హక్కు వినియోగించుటకు అర్హులు. కటాఫ్ తేదీ నాటికి సభ్యులుకానీ ఏ వ్యక్తి అయినా సమాచారం కొరకు ఉద్దేశించినదిగా మాత్రమే నోటీసును చదువుకొనగలరు.

బి) ఇ-మెయిల్ చిరునామాలు నమోదు చేసుకొనుట /అప్‌డేట్ చేసుకొను విధానం :
- భౌతిక రూపంలో వాటాలు కలిగిన వారి కొరకు - ఫోలియో నెం, వాటాదారుని పేరు, వాటా సర్టిఫికేటు (ముందు మరియు వెనుక) యొక్కస్కాన్ చేసిన ప్రతి, పాన్ (పాన్ కార్డు యొక్క స్వయం ధృవీకృత స్కాన్ చేసిన ప్రతి), ఆధార్ (ఆధార్‌కార్డు యొక్క స్వయం ధృవీకృత స్కాన్ చేసిన ప్రతి), వంటి అవసరమైన వివరాలను కంపెనీ/ఆర్‌టిఎ ఇ-మెయిల్ ఐడి వారికి మెయిల్ చేయుట ద్వారా తెలుపగలరు.
- డిమాట్ రూపంలో వాటాలు కలిగిన వారి కొరకు - మీ సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్ (డిపి)తో మీ ఇ-మెయిల్ ఐడి మరియు మొబైల్ నెం.ను దయచేసి అప్‌డేట్ చేసుకొనగలరు.
- లిస్టెడ్ కంపెనీలచే ఏర్పాటు చేయబడిన ఇ-ఓటింగ్ సదుపాయం పై సెబీ సర్క్యులర్ తేది డిసెంబర్ 09, 2020 యొక్క నిబంధనల మేరకు డిమాట్ రూపంలో సెక్యూరిటీలు కలిగిన వ్యక్తిగత వాటాదారులు డిపాజిటరీలు మరియు డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో నిర్వహించబడుతున్న వారి డిమాట్ ఖాతా ద్వారా ఓటు చేయుటకు అనుమతించబడుతారు. ఇ-ఓటింగ్ సదుపాయం అనుమతించుటకు వీలుగా వారి డిమాట్ ఖాతాలో వారి మొబైల్ నెం.మరియు ఇ-మెయిల్ ఐడిలను సరైన విధముగా అప్‌డేట్ చేసుకొనవలసినదిగా వాటాదారులను కోరడమైనది.

సి) ఇ-ఓటింగ్ ద్వారా ఓటు వేయు విధానం : ఇ-ఓటింగ్ విధానం ద్వారా నోటీసులో పేర్కొన్న విధముగా వ్యాపారములపై రిమోట్ విధానంలో వారి ఓట్లు వేయటకు సభ్యులకు అవకాశం ఇవ్వబడుచున్నది. ఇ-ఓటింగ్ ద్వారా ఓట్లు వేయుట కొరకు లాగిన్ యోగ్యతలు పైన తెల్పిన పద్ధతిలో విజయవంతముగా వారి ఇ-మెయిల్ చిరునామాలు నమోదు కాబడిన తరువాత ఇ-మెయిల్ ద్వారా సభ్యులకు అందుబాటులో ఉండును. ఇ-ఓటింగ్ ద్వారా ఓట్లు వేయుట కొరకు సవివర ప్రక్రియ నోటీసులో తెలుపబడినది. వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్‌లో కూడా అందుబాటులో కలవు.

డి) రిమోట్ ఇ-ఓటింగ్ కాలం శుక్రవారం, మే 24, 2024న ఉ॥9.00గం॥లు (ఐఎస్‌టి) ప్రారంభమగును మరియు శనివారం జూన్ 22, 2024న సా॥5.00గం॥లు (ఐఎస్‌టి)లకు ముగుస్తుంది. సిడిఎస్ఎల్ వారిచే ఆ తరువాత ఓటింగ్ కొరకు రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ నిలిపివేయబడును .

ఇ) తీర్మానంపై ఒక సారి ఓటు వేసిన తరువాత తదుపరి దానిని మార్చుకొనుటకు సభ్యులు అనుమతించబడరు.

ఎఫ్) కటాఫ్ తేది (కంపెనీ/ఆర్‌టిఎ/డిపాజిటరీలతో వారి ఇ-మెయిల్ చిరునామాలు నమోదు కాబడని కారణంగా నోటీసు స్వీకరించని సభ్యులతో సహా) నాటికి కంపెనీ యొక్క సభ్యులందరూ నోటీసులో నిర్దేశించిన ప్రక్రియను అనుసరించి ప్రతిపాదిత వ్యాపారములకు సంబంధించి ఓటు చేయుటకు హక్కు కలిగి ఉంటారు.

జి) నిజాయితీ మరియు పారదర్శక పద్ధతిలో రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియ ద్వారా పోస్టల్ బ్యాలెట్ నిర్వహించుట కొరకు పరిశీలకునిగా శ్రీ ఎస్ శ్రీకాంత్ భాగస్వామి (ఎం. నెం. ఎ22119) రిప్రజెంటింగ్ మెసర్స్ బి.ఎస్ ఎస్ & అసోసియేట్స్, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీలను నియమించినది.

హెచ్) పరిశీలకులు, రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వేయబడిన ఓట్లు పరిశీలించిన తర్వాత, వర్తించు చట్టాలను అనుసరించి నివేదిక తయారు చేస్తారు మరియు దానిని కంపెనీ చైర్‌పర్సన్ లేదా ఆమెచే అధికారం ఇవ్వబడిన ఎవరేని ఇతర వ్యక్తికి సమర్పించగలరు. పరిశీలకులు నివేదికతో పాటు రిమోట్ ఇ-ఓటింగ్ యొక్క ఫలితాలు మంగళవారం, జూన్ 25 2024 లోపు కంపెనీ యొక్క నమోదిత కార్యాలయం వద్ద ప్రకటించబడును మరియు తెలుపబడును మరియు దానిని కంపెనీ యొక్క వాటాలు జాబితాలో చేర్చబడిన స్టాక్‌ఎక్ఛేంజ్‌లు అనగా బిఎస్‌ఇ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్‌ఎక్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌కు తెలపడం జరుగుతుంది.

ఐ) రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ ద్వారా పోస్టల్ నిర్వహించనున్న ప్రత్యేక వ్యాపారముల కొరకు రిమోట్ ఇ-ఓటింగ్ పై సవివర సూచనల కొరకు నోటీసును సభ్యులు దయచేసి పరిశీలించగలరు.

సిడిఎస్ఎల్ ఇ-ఓటింగ్ విధానం నుండి ఇ-ఓటింగ్‌కు సంబంధించి సమస్యలు లేదా ఏవేని సందేహాలు మీరు కలిగియున్న helpdesk.evoting@cdslindia.com నకు ఇ-మెయిల్ ద్వారా తెలుపగలరు. లేదా టోల్ ఫ్రీ నెం.1800 22 55 33 వద్ద సంప్రదించగలరు.

ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్ కొరకు సదుపాయానికి సంబంధించి అన్ని వివాదాల కొరకు శ్రీ రాకేష్ దల్వీ, సీనియర్ మేనేజర్, సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్, ఎ-వింగ్, 25వ అంతస్తు, మారథాన్ ఫ్యూచరెక్స్, మఫత్‌లాల్ మిల్ కాంపౌండ్స్, ఎన్.ఎం.జోషి మార్గ్, లోయర్ పరేల్ (ఈస్ట్), ముంబాయి-400013 వారికి తెలుపగలరు. లేదా helpdesk.evoting@cdslindia.com నకు ఇ-మెయిల్ పంపగలరు లేదా టోల్ ఫ్రీ నెం.1800 22 55 33 వద్ద కాల్ చేయగలరు.

ఎన్ఎసిఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కొరకు
సం/-
సతీష్ కుమార్ సుబుధి
వైస్ ప్రెసిడెంట్-లీగల్ & కంపెనీ సెక్రటరీ
ఎఫ్‌సిఎస్ 9085

ప్రదేశం : హైదరాబాద్
తేది : మే 23, 2024

## TAJGVK

### తాజ్ జివికె హోటల్స్ & రిసార్ట్స్ లిమిటెడ్

CIN : L40109TG1995PLCO19349
నమోదిత కార్యాలయం: తాజ్ క్రిష్ణా రోడ్డు నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-500 034, తెలంగాణ, ఇండియా
ఫోన్ నెం.040-66662323, ఫ్యాక్స్ నెం.040-66625364 ఇ-మెయిల్: tajgvkshares.hyd@tajhotels.com; వెబ్‌సైట్: www.tajgvk.in

మార్చి 31, 2024తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరం కొరకు ఆడిట్ చేసిన స్టాండ్ అలోన్ & కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క నివేదిక

₹ లక్షలలో

| వివరాలు | స్టాండ్ అలోన్: ముగిసిన మూడు నెలలు 31.03.2024 ఆడిట్ చేసినవి | స్టాండ్ అలోన్: ముగిసిన మూడు నెలలు 31.12.2023 ఆడిట్ చేయనివి | స్టాండ్ అలోన్: ముగిసిన మూడు నెలలు 31.03.2023 ఆడిట్ చేసినవి | స్టాండ్ అలోన్: ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్ చేసినవి | స్టాండ్ అలోన్: ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్ చేసినవి | కన్సాలిడేటెడ్: ముగిసిన మూడు నెలలు 31.03.2024 ఆడిట్ చేసినవి | కన్సాలిడేటెడ్: ముగిసిన మూడు నెలలు 31.12.2023 ఆడిట్ చేయనివి | కన్సాలిడేటెడ్: ముగిసిన మూడు నెలలు 31.03.2023 ఆడిట్ చేసినవి | కన్సాలిడేటెడ్: ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్ చేసినవి | కన్సాలిడేటెడ్: ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్ చేసినవి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| కార్యకలాపాల నుండి ఆదాయం | 11584 | 11113 | 10362 | 40799 | 38358 | 11584 | 11113 | 10362 | 40799 | 38358 |
| ఇతర ఆదాయం | 85 | 80 | 264 | 290 | 2878 | 85 | 80 | 264 | 290 | 2878 |
| మొత్తం రెవిన్యూ | 11669 | 11193 | 10626 | 41089 | 41236 | 11669 | 11193 | 10626 | 41089 | 41236 |
| నికర లాభం కాలానికి పన్నుకు ముందు (మినహాయింపదగిన ఐటంలకు ముందు) | 3510 | 3462 | 2077 | 10505 | 11770 | 3510 | 3462 | 2077 | 10505 | 11770 |
| నికర లాభం కాలానికి పన్నుకు ముందు (మినహాయింపదగిన ఐటంల తరువాత) | 3510 | 3462 | 2077 | 10505 | 11770 | 3510 | 3462 | 2077 | 10505 | 11770 |
| నికర లాభం కాలానికి పన్ను తరువాత (మినహాయింపదగిన ఐటంల తరువాత) | 2585 | 2421 | 1444 | 7440 | 7982 | 3121 | 3077 | 1903 | 9270 | 9332 |
| మొత్తం సమగ్ర ఆదాయం సంవత్సరం కొరకు (సంవత్సరం కొరకు లాభం (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగినది) | 2584 | 2421 | 1410 | 7439 | 7948 | 3120 | 3077 | 1869 | 9269 | 9298 |
| చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ వాటా ఒక్కింటికి - రూ. 2/- చొప్పున) | 1254 | 1254 | 1254 | 1254 | 1254 | 1254 | 1254 | 1254 | 1254 | 1254 |
| ప్రతి వాటాకు ఆర్జనలు (రూ.లలో) (ముఖ విలువ - రూ. 2 చొప్పున) | | | | | | | | | | |
| బేసిక్ (వార్షికం కానిది) | 4.12 | 3.86 | 2.25 | 11.86 | 12.68 | 4.98 | 4.91 | 2.98 | 14.78 | 14.83 |
| డైల్యూటెడ్ (వార్షికం కానిది) | 4.12 | 3.86 | 2.25 | 11.86 | 12.68 | 4.98 | 4.91 | 2.98 | 14.78 | 14.83 |

సూచనలు :
1. స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే పరిశీలించబడినవి మరియు సిఫార్సు చేయబడినవి మరియు వరుసగా 22 మే 2024 మరియు 23 మే 2024న జరిగిన వారి సమావేశంలో డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి మరియు అవి రికార్డులోనికి తీసుకొనబడినవి.
2. 31 మార్చి 2024తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరం కొరకు కన్సాలిడేటెడ్ లాభాలు తాజ్ శాంతాక్రజ్ హోటల్, ముంబాయి వారు ఉమ్మడిగా నిర్వహిస్తున్న నియంత్రణ సంస్థ గ్రీన్‌ఉడ్స్ ప్యాలెసెస్ మరియు రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో లాభాల యొక్క కంపెనీ వాటా కూడా చేర్చబడినది.
3. మార్చి 31, 2024 మరియు మార్చి 31, 2023తో ముగిసిన నాలుగవ త్రైమాసికం కొరకు సంఖ్యలు పూర్తి ఆర్థిక సంవత్సరం మరియు సంబంధిత ఆర్థిక సంవత్సరం యొక్క తొమ్మిది నెలల వరకు ప్రచురించబడిన ఆడిట్ చేయని సంఖ్యలకు సంబంధించి ఆడిట్ చేసిన సంఖ్యల మధ్య వ్యత్యాసముగా వచ్చినవి.
4. కంపెనీ యొక్క విధానంలో భాగంగా వినియోగదారుని ఉత్తమ సంతృప్తిని సాధించుటకు హోటల్స్ పునరుద్ధరించుట/ రీ పర్బిష్ చేయబడినవి. కంపెనీ వారు హోటల్ తాజ్ కృష్ణ, తాజ్ డెక్కన్, హైదరాబాద్ మరియు తాజ్ ఛండీఘర్ వద్ద అతిధులు మరియు పబ్లిక్ ఏరియాలలో పునరుద్ధరణ చేపట్టినారు. సమీక్షలో భాగంగా త్రైమాసిక మరియు సంవత్సర కాలంలో వరుసగా రూ.448 లక్షలు మరియు రూ.2056 లక్షలు మొత్తాన్ని వెచ్చించినారు.
5. తాజ్ బంజారా హోటల్ హైదరాబాద్ కొరకు లైసెన్స్ ఒప్పందం ముగిసినది మరియు హోటల్ బంజారా లిమిటెడ్ (హోటల్ తాజ్ బంజారా యొక్క యజమానులు)తో తాజ్ బంజారా లైసెన్స్ ఒప్పందం రెన్యువల్ కొరకు వాణిజ్య నిబంధనలు ఫైనలైజ్ చేయబడలేదు. కావున కంపెనీ లైసెన్స్ ఒప్పందం ప్రకారం ఫార్మాలిటీలను పూర్తిచేసినది మరియు నవంబర్ 2023లో మెస్సర్స్ హోటల్ బంజారా లిమిటెడ్, కొత్తఢిల్లీ వారికి హోటల్ తిరిగి అప్పగించబడినది. రూ.178 లక్షల విలువ క్యారియింగ్‌పై లైసెన్స్ ఒప్పందం ప్రకారం హోటల్ బంజారా లిమిటెడ్ నకు అప్పగించిన స్థిర/చరాస్తుల అమ్మకం కొరకు కంపెనీ వారు రూ.98 లక్షలు స్వీకరించినారు. త్రైమాసిక మరియు సంవత్సరం కొరకు తాజ్ బంజారా హోటల్ నుండి గత సంవత్సరంలో కంపెనీ యొక్క టర్నోవర్ వరుసగా రూ.4 కోట్లు మరియు రూ.21 కోట్లు చేర్చబడినవి.
6. కంపెనీ యొక్క వ్యాపారం కేవలం హోటలీరింగ్ మాత్రమే అయినందున, ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్ (ఎఎస్) 108 "ఆపరేటింగ్ సెగ్మెంట్స్" క్రింద సెగ్మెంట్‌వారీగా సమాచారం తెలుపుట అవసరం ఉండదు. అన్ని కార్యకలాపాలు భారత్‌లో చేపట్టబడుచున్నందున భౌగోళిక సెగ్మెంట్ తెలుపవలసిన అవసరం లేదు.
7. కంపెనీల చట్టం 2013 యొక్క సవరించిన షెడ్యూలు-III నకు నిర్ధారించుటకు మరియు తెలుపబడిన ప్రస్తుత కాల వ్యవధికి అలైన్ చేయుటకు గత కాలపు సంఖ్యలు రీ గ్రూప్ చేయబడినవి.
8. జరగనున్న వార్షిక సర్వసభ్య సమావేశం వద్ద వాటాదారుల ఆమోదానికి లోబడి కంపెనీ యొక్క డైరెక్టర్ల బోర్డు 31 మార్చి 2024తో ముగిసిన సంవత్సరం కొరకు 75% అనగా రూ.1.50/- ప్రతి ఈక్విటీ వాటా రూ.2/- చొప్పున డివిడెండ్ సిఫార్సు చేసినది.
9. 31 మార్చి 2024 తో ముగిసిన త్రైమాసిక మరియు సంవత్సరం కొరకు స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఫలితాలు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ (URL:www.bseindia.com) ద నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ (URL:www.nseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ ( URL:www.tajgvk.in) పై లభిస్తాయి.

బోర్డు ఉత్తర్వు మేరకు
తాజ్ జివికె హోటల్స్ & రిసార్ట్స్ లిమిటెడ్ కొరకు
సం/- జి. ఇందిర క్రిష్ణా రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
డిఐఎన్ - 00005230

ప్రదేశం : హైదరాబాద్
తేది : 23 మే, 2024